# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మంగళవారం
14 జనవరి
2025
పేజీలు 8

## గుంటూరు పల్నాడు




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
14 జనవరి
2025
2వ పేజీ
గుంటూరు
పల్నాడు

# సంప్రదాయాలపై సంక్రాంతి సంతకం

సాంప్రదాయాల కు పెద్దపీట వేసే సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరిపేందుకు జిల్లా వాసులు ఏర్పాటు చేశారు . పట్టణాల నుంచి వచ్చే బంధు వర్గాలతో, పల్లెటూర్లు ఆనందంతో పరవశించిపోతున్నాయి. ధన్యపురాసులతో, పిండి వంటలతో, గంగిరెద్దుల విన్యాసాలతో, అందమైన గొబ్బెమ్మలతో, హరిదాసుల కీర్తనలతో. ఆహ్లాదంగా ఎగురుతున్న గాలిపటాలతోకోడిపందాల జోరుతో పల్లెటూర్లు కళకళలాడుతున్నాయి. రిమోట్ చర్కాల సందడి సంక్రాంతి అంటేనే గాలిపటాల పండగ.. పగటి పూట తారలు భూమికి దిగివచ్చినట్టుగా.. నింగికి నిచ్చెన వేసినట్టుగా.. రంగురంగులతో, విభిన్న ఆకృతుల్లో పతంగులు కనువిందు చేస్తాయి. వారం ఉందనగానే పండగ సందడి మొదలవుతుంది. పిల్లలు, యువత అయితే ఉత్సాహంగా పాల్గొంటారు. ఏటా మాదిరిగానే ఈఏడాది సైతం గాలిపటాలు మార్కెట్ లో సందడి చేస్తున్నాయి. రిమోట్ తో పనిచేసే చర్కా మార్కెట్‌లో లభిస్తుండటంతో పండగకి ప్రత్యేకత సంతరించుకుంది.

- పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

సంక్రాంతిని శ్రీనాథుడు 'పెద్ద పండుగ' అన్నాడు. ఏ విధంగా చూసినా అది నిజమే అనిపిస్తుంది. పెద్దల పండుగ, పంటల పండుగ, పశువుల పండుగ, వెరసి... సంక్రాంతి పండుగ. పెద్దతనం పండుగది కాదు, కలయికది! ఆ మూడింటి కలయిక కీలకం. 'మాటలు ఉమ్మడి కావాలి, కలయికలు అధికం కావాలి, మనసులు ఏకం కావాలి. చిత్తాలు సంకల్పాలు సంపూర్ణంగా సంఘటితం కావాలి' అని రుగ్వేదం ఆకాంక్షించింది. ఆ పరిపూర్ణత తెలుగునాట సంక్రాంతి పూట సంభవిస్తుంది. నగర వీధులు బోసిపోతాయి. గ్రామసీమలు కిటకిటలాడతాయి. పండుగ అక్కడుంటుంది- పచ్చగా శ్వాసిస్తూ! మమతలు అక్కడుంటాయి- బాంధవ్యాలను ఆఘ్రాణిస్తూ! 'పండువలు వచ్చునన్న శబ్దమ్ము విన్న పగులగొట్టిన గుమ్మడిపండు నుండి చెదిరిపడిన గింజలు ప్రోవు చేసికొనెడి వయసొకడు వచ్చి మనసును ఆశ్వాసపరచు' అన్నారు హిమకణములు కవితలో మహాకవి మధునాపంతుల. దాన్ని తడిమి చూసుకోవాలనే- పల్లెలకు జనం పరుగులు పెడతారు. ఆయనే వర్ణించినట్లు 'నెమలి ఈకల్ తెచ్చి మెచ్చూర, పొత్తములన్(పుస్తకాలలో) దాచు వయస్సు తెచ్చికొని' అందరూ పసిపిల్లలైపోవడమే పండుగ. చలిపొద్దుల్లో పల్లెల్లోని చెరువులు నదీతీరాల చెంత నిలిచి మకర సంక్రమణ ఆగమన సౌభాగ్యాన్ని మనసారా తిలకిస్తూ, రుతుఘోషలో శేషేంద్రశర్మలా 'తిమిర గృహాంతరాళముల దీపము వెట్టుము, కన్నుదోయి నీ అమల మయూఖ రేఖలకు అర్రులు సాచెను లోక బాంధవా!' అంటూ భక్తితో సూర్యభగవానుని సేవిస్తూ మన హృదయసీమలను జ్యోతిర్మయం చేసుకోవడమే నిజమైన సంక్రాంతి. మకర సంక్రమణం పల్లెలకు ప్రకృతిపరంగా సంక్రమించిన కానుక, నగరాలను ఊరించే కోరిక.

తగ్గిన పగటిపూటలు, పెరిగిన రాత్రివేళలు, జతగా శీతగాలులతో హేమంతం పడుచుదనానికి సీమంతం చేస్తుంది. 'అహములు సన్నములయ్యెను దీర్ఘదశలయ్యె నిశల్ బహు శీతంబై'అన్నాడు భాగవతం దశమస్కంధంలో పోతనామాత్యుడు. దీన్ని కొత్త జంటకు ఆపాదిస్తూ 'నాథు చెంత అర్ధనారియయ్యె' అని బులుసుకవి చమత్కరించారు. హేమంతం అటు వెచ్చని జంటలకే కాదు, ఇటు పచ్చని పంటలకూ నెలవు అవుతుంది. ఏటుకూరికవి మాటల్లో 'హేమంతవేళ

మిగతా 3వ పేజీలో

**నేడు సంక్రాంతి**

- కళకళలాడుతున్న పల్లె సీమను
- గాలిపటాలతో చిన్నారుల సందడి
- హరి నామ కీర్తనలతో పులకిస్తున్న వీధులు
- పోరుషాలను చాటనున్న కోడి పందాలు



**నేడు సెలవు**

నేటి దినపత్రిక సూర్య పాఠకులకు, ప్రకటన కర్తలకు, ఏజెంట్లకు, ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు. సంక్రాంతి సందర్భంగా రేపటి దినపత్రిక. వెలువడదు. మా కార్యాలయం సెలవు. పాఠకులు గమనించగలరు.

# నామినేటెడ్ పోస్టుల మూడో లిస్టు రెడీ?

గుంటూరు , మేజర్ న్యూస్

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నామినేటెడ్ పదవులకు రెండు కేటగిరీలుగా విభజన చేసింది. ఇప్పటికే రెండు విడతలుగా మూడు పార్టీలకు చెందిన వారికి నామినేటెడ్ పదవులు ఖరారు చేశారు. మూడో జాబితా పైన కసరత్తు తుది దశకు చేరింది. ఇదే సమయంలో పోస్టులు దక్కించుకున్న వారికి వేతనాలు ఖరారు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయం పైన పోస్టులు దక్కించుకున్న వారిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఏపీలో కూటమి ప్రభుత్వం మూడో విడత నామినేటెడ్ పదవుల లిస్టు ప్రకటనకు సిద్దం అవుతోంది. ఈ పోస్టుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కార్పొరేషన్ ఛైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు/ బోర్డులను రెండు కేటగిరీలుగా వర్గీకరించింది. ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా యాదవ, పద్మశాలీ కార్పొరేషన్లను, రాజమండ్రి, అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లను ఎ కేటగిరిలో చేర్చారు. మిగిలిన కుల కార్పొరేషన్లు,

## వేతనాలు ఫిక్స్ చేసిన సర్కార్

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను బి కేటగిరిలో చేర్చడం పట్ల పలు విమర్శలు వినవస్తున్నాయి. ఆర్‌టిసి జోన్ ఛైర్మన్లను కూడా ఎ కేటగిరి కింద ప్రభుత్వం చేర్చింది.

**జీతా భత్యాల పై నిర్ణయం**

ఏ కేటగిరి నామినేటెడ్ ఛైర్మన్‌కు నెలకు రూ.1.25 లక్షలుగా వేతనం నిర్ణయించారు. అలవెన్స్ లు, సహాయ సిబ్బంది నియామకం, వారి జీతభత్యాలు మొత్తమ్మీద నెలకు రూ.2,77,500 డ్రా చేసుకునే అవకాశం కల్పించింది. 'బి' కేటగిరి ఛైర్మన్లు, బోర్డు ఛైర్మన్‌లకు నెలకు వేతనంగా రూ.60 వేలుగా నిర్ణయించారు. అలవెన్స్‌లు, సిబ్బంది జీత భత్యాలతో కలిపి మొత్తమ్మీద రూ.1,93,500 నెలకు డ్రా చేసే అవకాశం ఉంది. ఎ కేటగిరిగా పేర్కొన్న విభాగాల్లో డైరెక్టర్‌గా నియమించిన వారికి నెలకు రూ.20 వేలు వేతనంగా పేర్కొంది. బి కేటగిరి డైరెక్టర్లుగా ఎంత వేతనమనే విషయంపై ప్రభుత్వం వెల్లడించాల్సి ఉంది.

**మూడో లిస్టు రెడీ**

ఇదే సమయంలో మూడో విడత జాబితా పైన మూడు పార్టీల నుంచి పలువురు ఆశలు పెట్టుకు న్నారు. ఇప్పటికే ఈ లిస్టు పైన దాదాపు క్లారిటీ వచ్చింది. ఎమ్మెల్యే సీట్లు త్యాగం చేసిన వారికి ఈ లిస్టులో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మూడో లిస్టులో కుల సంఘాలతో పాటు కీలకమైన ఆర్‌టిఐ ఛైర్మన్లు, ఎపిపిఎస్‌సి డైరెక్టర్లు, ప్రెస్ అకాడమీ, ఎస్‌విబిసి ఛానెల్ ఛైర్మన్, డిజిటల్ కార్పొరేషన్ తో సహా పలు సంస్థల డైరెక్టర్లను ఖరారు చేయనున్నారు. సంక్రాంతి వేళ ఈ జాబితా విడుదల చేస్తారని తొలుత భావించినా.. మరి కొంత సమయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో ఏ , బీ కేటగిరీ వారీగా సంస్థలు- పోస్టుల గురించి ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.

# పిపిపితోనే పథకాలన్నీ అమలు

## అన్ని శాఖలకూ ప్రభుత్వం దిశా నిర్దేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అభివృద్ధి పథకాలన్నీ పిపిపి (పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలోనే అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనికోసం అన్ని శాఖలకూ దిశా నిర్దేశం చేస్తోంది. గతంలోనూ పిపిపి విధానం అమలులో ఉన్నప్పటికీ ఇప్పుడు మాత్రం ఎక్కువగా ఈ విధానంతోనే ముందు కెళ్లాలని నిర్ణయించిరది. గతంలో పరిశ్రమల ఏర్పాటులో మాత్రమే కనిపించిన పిపిపి విధానం ఇప్పుడు విద్య, వైద్యం, తాగునీరు వంటి అత్యవసర రంగాలకు కూడా విస్తరించాలని యోచిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పిపిపి విధానాన్ని విస్తృతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారభించింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో ఈ విధానానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. అన్ని శాఖలు తమ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలు, పనులపై ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. సాధారణంగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం తరపున భూమి ఇవ్వడం, అవసరమైన నీరు, రోడ్ల అనుసంధానం వంటి చర్యలు తీసుకుంటోంది. ఆ తరువాత ఆయా సంస్థలు పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటాయి. దీనినే పిపిపి విధానంగా చెబుతుంటారు. కొన్ని పరిశ్రమల్లో ప్రభుత్వం కూడా తన వాటా నిధులను పెడుతుంది. తద్వారా వీటిని కూడా పిపిపి విధానంగానే పరిగణిస్తారు. కొత్తగా మాత్రం అత్యంత కీలక రంగాల్లో కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించడంతో ఆయా రంగాలు పూర్తిగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిపోయే పరిస్థితి ఉంటుందన్న విమర్శలు వస్తున్నాయి. తాజాగా చేస్తున్న ఆలోచనలో విద్య, వైద్యం, తాగునీరు, గృహ నిర్మాణం, రవాణా అనుసంధానం వంటివి కూడా పిపిపి విధానంలోకి తీసుకురానున్నారు. ఆయా రంగాలకు చేసే ఆర్థికసాయం విషయంలో పిపిపి విధానానికి ప్రాధాన్యత ఇచ్చేలా ఉండాలని అన్ని శాఖలకూ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. కాగా, బడ్జెట్ ప్రతిపాదనల్లో రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, ఎక్స్టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టులు, హడ్కో, నాబార్డ్ ఆర్థికసాయంతో అమలుచేసే పథకాలపైనా సూచనలు చేస్తూ అవకాశం ఉన్నంత వరకు పిపిపి విధానాన్ని అమలు చేయాలని నిర్దేశించడం గమనార్హం.

## ఈనెల 15న కనుమ పండగ రోజున బ్యాంకు ఉద్యోగులకు సెలవు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** బ్యాంకు ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సంక్రాంతి సెలవులను మరో రోజు పొడగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 15వ తేదీన కనుమ పండగ రోజును పురస్కరించుకొని బ్యాంక్ ఉద్యోగులకు ప్రభుత్వం సాధారణ సెలవు మంజూరు చేసింది. బ్యాంక్స్ యూనియన్ కోరడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా సంక్రాంతి పండగ నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం రెండు రోజులు మాత్రమే సెలవులు ప్రకటించగా.. ఉద్యోగుల ప్రత్యేక వినతి మేరకు మరో రోజు సెలవు పొడగించింది.

## వైకాపా కార్యాలయంపై దాడి

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరులోని నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల వైయస్సార్సీపి మాజీ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం సుమారు 5 గంటల సమయంలో దాడి చేయడం జరిగింది. నల్లపాడు పోలీసులకి అందిన సమాచారం మేరకు వైకాపా కార్యాలయానికి చేరుకొనగా దాడిలో గాయపడిన వైఎస్ఆర్సిపి నాయకులను, కార్యకర్తలను చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకి తరలించినట్టు నల్లపాడు పోలీస్ స్టేషన్ సిఐ కే వంశీధర్ తెలిపారు. దాడిలో గాయపడిన వ్యక్తుల నుంచి పోలీస్ స్టేషన్ కి ఎలాంటి సమాచారం రాలేదని. వైయస్సార్సీపి కార్యాలయం పై దాడి చేసిన వారి వివరాలను గుర్తించి కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## సంప్రదాయాలపై సంక్రాంతి సంతకం

(2వ పేజీ తరువాయి)



నూతన సీమంతపు వధువు వోలె సింగారముగా భూమి పయి కుల్కు' సస్యలక్ష్మి ఇంటికి చేరే వేళ ఇది. ఆరుగాలం శ్రమించిన రైతన్న గుండెల్లో ఆనందం తాండవించే వేళ ఇది. జీవితం పట్ల ఆసక్తిని అనురక్తిని పెంచుతూనే దానధర్మాదుల పట్ల ప్రీతిని, పశుపక్ష్యాదులపై దయను ప్రోత్సహిస్తుంది సంక్రాంతి. 'మకర సంక్రాంతి లక్ష్మి హేమంత వీథి కదలి వచ్చెను భాగ్యాల కడలివోలె' అని తెనుగులెంక తుమ్మల చెప్పినట్లు– పంట చేతికి అందగానే తొలి నివేదన గ్రామదేవతలకు, మలి వితరణ కులవృత్తులవారికి అందచేసిమరీ రైతులు తక్కిన ధాన్యాన్ని ఇంటి గాదెలకు తరలిస్తారు. దేవాలయ మండపాల్లో, ఇంటి వసారాల్లో వడ్లకంకులను కుచ్చులు కుచ్చులుగా వేలాడదీస్తారు. దాంతో పిట్టలు పిచుకలు చేరి నానా సందడీ చేస్తాయి. పక్షుల కలకలలు పిల్లల కిలకిలలు, గోడలకు పూసిన కొత్త సున్నం ఘాటు, గడపలకు రాసిన పసుపు పచ్చి సువాసనలు... సన్నాయి మేళాలై సంక్రాంతి లక్ష్మికి స్వాగతాలు పలుకుతాయి. స్వర్ణ సంక్రాంతిలో కరుణశ్రీ ఈ మూడు రోజుల సందడినీ సమీక్షిస్తూ 'పైడిపంటల తోడ ప్రభవించె భూమాత, పాడిపంటల తోడి భాసిల్లె గోమాత, అత్తవారింట అర్ధాంగి వలపుపంట విందుల తోడ– ఆనందించె జామాత(కొత్తల్లుడు)' అన్నారందుకే. అన్ని తరాల సమష్టి జీవన సౌభాగ్యానికి వ్యాఖ్యానం సంక్రాంతి. దానిపై జాతి సంస్కృతి చేసిన సొగసైన సంతకం సంక్రాంతి. సంక్రాంతి వచ్చేసరికి మన పల్లెలను ఎక్కడెక్కడివో సొగసులు వచ్చి ఆవరిస్తాయి. మన మనసులను ఏవేవో మట్టి వాసనలు చేరవస్తాయి. రకరకాల జానపద వృత్తి కళాకారుల సంప్రదాయ విన్యాసాలు కనువిందు చేస్తాయి. పాత జ్ఞాపకాలు, ముచ్చట్లు ఎదలను అలరిస్తాయి. ఆంధ్రప్రశస్తిలో విశ్వనాథ చెప్పిన 'ఈ నా శరీరమునందు ఇవతళించిన గాలి ఎంత పౌరాతన్యము ఏచుకొనెనో' అన్న అపురూపమైన అనుభూతి గుండెను తడుతుంది. 'వేగి రాజ్యపు పల్లె వీధుల చెడుగుళ్లు, ఎగురు గోడీబిళ్లల ఒడుపులు' హృదయాన్ని ఆకట్టుకొంటాయి. గడపడం లేదు, జీవిస్తున్నామనే ఒకానొక అద్భుత ఆశంసను బతుక్కి పులుముతుంది సంక్రాంతి. ఆయన తెలుగు రుతువుల్లో చూపిన 'తట్టలో కూర్చుండబెట్టిన వధువులా గుమ్మడి పూవులో కులికే' స్వచ్ఛ మనోహరమైన మంచు బిందువు మనసును ఆర్ద్రం చేస్తుంది. తడిసిపోయిన కట్టెలను మండించగల ఎండలా– బండబారిన గుండెల్లో పచ్చదనాన్ని నింపుతుంది సంక్రాంతి. మరోవైపు, తృణ కంకణంలో రాయప్రోలు సుబ్బారావులా ఉదయ సుందరిని మురిపించిన 'మంచి ముత్యాల దండలౌ మంచుబొట్లు సాంధ్య కాంతావియోగ బాష్పములు గాగ మారుట ఎరుగవొ' అంటూ సృష్టి మర్మాన్ని ప్రకృతి ధర్మాన్ని మనిషికి గుర్తుచేస్తుంది. వైరాగ్య ధోరణిని అలవరుస్తుంది. 'వైరాగ్య భావనల్ పండించు పండుగ! దానికి మన హరిదాసు సాక్షి' అని కడిమిళ్ల అవధాని అన్నదందుకే. సంక్రాంతి అంటే జీవితపు ఇంద్రధనుస్సులోని ఏడురంగుల మేళవింపు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల పోహళింపు. అందుకే దీన్ని పెద్దలు పెద్దపండుగ అంటున్నది. ఇలా పరిపూర్ణ సాంస్కృతిక స్వరూపంతో ఉత్తరాయణ పుణ్యకాలం ముంగిట నిలబడి సంక్రాంతి మనకు స్వాగతం పలుకుతోంది!


నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సంక్రాంతి శుభాకాంక్షలు..

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి(కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు
మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 8341408201

వై.ఏసుబాబు
గురజాల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 9701250872

బి.పూర్ణచంద్రరావు
సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9866246951

చెవుల రంగారావు
మెడికల్ రిపోర్టర్, గుంటూరు
సెల్ : 9490544635

యం.కృష్ణ
మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9393309149

వి.రవికుమార్
తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 99083 38200

డి. చైతన్య
వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9381968453

వి.లూథర్
నరసరావుపేట రిపోర్టర్
సెల్ : 7799382078

జి.ఏలియా
ముప్పాళ్ళ రిపోర్టర్
సెల్ : 9392231959

బి.సాంబశివరావు
రాజుపాలెం రిపోర్టర్
సెల్ : 9949382676

రమేష్
దుగ్గిరాల రిపోర్టర్
సెల్ : 9866782780

ఎస్.వెంకటేశ్వర్లు
పెదకాకాని రిపోర్టర్
సెల్ : 9948175840

కె.నాగరాజు
రిపోర్టర్, గుంటూరు
సెల్ : 7799881000

డి.రమేష్
ఈపూరు రిపోర్టర్
సెల్ : 9110734898

పి.లక్ష్మీనారాయణ
నూజెండ్ల రిపోర్టర్
సెల్ : 9666474953

ఎస్.కె. రవూఫ్
శావల్యాపురం రిపోర్టర్
సెల్ : 7989434737

వి.వెంకట్‌రెడ్డి
బొల్లాపల్లి రిపోర్టర్
సెల్ : 8019199991

బి.గురవయ్య
వినుకొండ క్రైం రిపోర్టర్
సెల్ : 9908340426

వి.లక్ష్మీనారాయణ
రెంటచింతల రిపోర్టర్
సెల్ : 8500079075

పి.వెంకటేశ్వర్లు
దుర్గి రిపోర్టర్
సెల్ : 8185815858

టి.శ్రీకాంత్
వెల్దుర్తి రిపోర్టర్
సెల్ : 9912818723

పి.మణికంఠ
మాచర్లటౌన్ రిపోర్టర్
సెల్ : 7013169885

ఎస్.డి.మహబూబ్
మాచర్ల క్రైం రిపోర్టర్
సెల్ : 9989124898

ఎం.కోటేశ్వరరావు
మాచవరం రిపోర్టర్
సెల్ : 6303775169

డి.మల్లికార్జునరావు
యడ్లపాడు రిపోర్టర్
సెల్ : 8309237441

రమేష్
క్రోసూరు రిపోర్టర్
సెల్ : 9493148828

రాజ్‌కుమార్
పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్
సెల్ : 9160218268

షేక్ నాగూర్
నకరికల్లు రిపోర్టర్
సెల్ : 98489 26300

పి.ఆనంద్
వినుకొండ రూరల్ రిపోర్టర్
సెల్ : 8125125239

నాగరాజు
మంగళగిరి టౌన్ రిపోర్టర్
సెల్ : 9032258913

రమేష్
నరసరావుపేట రూరల్ రిపోర్టర్
సెల్ : 7075942600

అక్కిరెడ్డి
నరసరావుపేట మెడికల్ రిపోర్టర్
సెల్ : 9849134987


GREEN GRACE
18 FLOORS - 3 TOWERS
HI-RISE GATED COMMUNITY
500+ FLATS
5.28 ACRES
FOR SITE VISIT : 91000 71740
30 % CONSTRUCTION | 70 % OPEN GREENERY
Green Grace State's First Integrated Hi-rise Gated Community
BAJRANG URBAN INFRA PVT. LTD
BAJRANG URBAN
Company With Values
Opp. TJPS College, D.No. 3-3-225, Pattabhipuram Main Road,Guntur, A.P
91000 71740 www.bajrangurban.com fb.com/bajrangfoundation2021 instagram.com/greengraceproj
QUALITY IS NOT BY COST - IT IS OUR CULTURE


మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఇండియన్ టింబర్ వుడ్
బిల్డర్స్‌కి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు..
THE LAP OF LUXURY
HOTEL WOODLAND
AMARAVATHI RAOD, GORANTLA GUNTUR- CELL: 939735588
HOTEL WOODLAND GRAND
MAHATMA GANDI INNER RINGROAD PHASE -2 NEAR
CHILLIES HOTEL GORANTLA GUNTUR- 522034,
CELL: 8055535888
ప్రో॥ కె.పీర్‌మహ్మద్
గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ కో-ఆప్షన్ మెంబర్


కరుణా
ఛారిటబుల్ ట్రస్ట్
కె.ఏసుదాసు
చైర్మన్
యం.విక్టోరియా రాణి
సెక్రటరీ
Rgd : 04-704/11/2023
హెడ్ ఆఫీస్ : జాకీర్ హుస్సేన్ నగర్, ఆఫ్ పేట పంచాయితీ, తెనాలి మండలం, గుంటూరు జిల్లా.
బ్రాంచ్ ఆఫీస్ : 2/12 అరండల్‌పేట, గుంటూరు.
సెల్ : 93470 28235
కరుణా ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో
ప్రతిరోజు గుంటూరు - గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర
వారంలో ఒకసారి దాసరిపాలెం డంపింగ్ యార్డు,
గుంటూరు సిటీ వీధుల్లో, భిక్షాటకులకు వారంలో ఒకరోజు
అన్నదాన కార్యక్రమము నిర్వహించబడును
మా యూట్యూబ్ ఛానల్
కొమరాల ఏసుదాసు (యూట్యూబ్ ఛానల్)
Like చేయండి, Share చేయండి, Sub Scribe చేయండి.
ఆ దేవుని దయవల్ల
నిరుపేదలకు ఒకపూట అన్నం పెడదాం
ఇట్లు
కొమరాల ఏసుదాసు
కరుణా ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్.


సంక్రాంతి శుభాకాంక్షలు
పొన్నూరు శాసనసభ్యులు
శ్రీ గౌ॥ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారికి
టి.డి.పి. నాయకులకు, రాష్ట్ర ప్రజలకు,
టి.డి.పి. కార్యకర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి
శుభాకాంక్షలు
మలినేని రుక్మిణి
తెలుగు రాష్ట్ర మహిళా కార్యదర్శి
పెదకాకాని


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు..
పోలీసు ఉన్నతాధికారులకు,
పోలీసు సిబ్బందికి,
జిల్లా ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు..
శ్రీ ఎస్.సతీష్‌కుమార్, IPS
ఎస్.పి., గుంటూరు జిల్లా
శ్రీ బి.మనోహర్ జయరాం ప్రసాద్
గుంటూరు పశ్చిమ డి.ఎస్.పి.
HAPPY PONGAL
కె.వీరాస్వామి
సి.ఐ., అరండల్‌పేట, గుంటూరు


శ్రీరామినేని నాగేశ్వరరావు - సువర్చల దేవి
SIMS HOSPITAL
మీ ఆరోగ్యానికి.... మా భరోసా...
వైద్య అధికారులకు, సిమ్స్ హాస్పిటల్ సిబ్బందికి, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు
ఫ్లై ఓవర్ ప్రక్కన, వినుకొండరోడ్, నరసరావుపేట
డా॥ శ్రీరామినేని సుధీర్
మెదడు, నరముల వైద్య నిపుణులు
పల్నాడులోనే మొట్టమొదటి స్ట్రోక్,
త్రాంబోలైసిస్ స్పెషలిస్ట్
డా॥ శ్రీరామినేని హిందూజ కడియాల
షుగరు, థైరాయిడ్ హార్మోన్ సమస్యల
సూపర్ స్పెషలిస్ట్
పల్నాడులోనే ఏకైక ఎండోక్రైనాలజిస్ట్
INSURANCE & TPAS Available
Ph : 08647 - 231111, 231112
24 గంటలు తల గాయాలకు చికిత్స 24 గంటల ఐ.సి.యు & స్ట్రోక్ యూనిట్


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు..
పోలీసు ఉన్నతాధికారులకు,
పోలీసు సిబ్బందికి,
జిల్లా ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు..
శ్రీ ఎస్.సతీష్‌కుమార్, IPS
ఎస్.పి., గుంటూరు జిల్లా
శ్రీ షేక్ అబ్దుల్ అజీజ్,
డి.ఎస్.పి., గుంటూరు ఈస్ట్
యం.వీరయ్య, సి.ఐ., కొత్తపేట, గుంటూరు


సంక్రాంతి శుభాకాంక్షలు..
రాష్ట్ర ప్రజలకు, తెలుగుదేశం పార్టీ
నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు సంక్రాంతి
శుభాకాంక్షలు...
రావిపాటి సాయికృష్ణ,
గుంటూరు పార్లమెంటరీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు




ప్రియమైన విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలతో...
పల్నాడు మరియు రాయలసీమ ప్రాంతాలకు ఉన్నత విద్యను అందించిన తొలి విద్యాసంస్థ
శ్రీ సుబ్బరాయ & నారాయణ కళాశాల
N A A C 'A' GRADE AIDED INSTITUTION
Join us to Learn and Excel
నరసరావుపేట - 522 601, పల్నాడుజిల్లా. సెల్ : 9490645147, 9985048923, ఫ్యాక్స్ : 08647-222011
Visit us : www.ssandncollege.org, email : ssnrama@gmail.com
ఇంటర్మీడియటల్‌లో చేరు విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించుటకు ఎస్.ఎస్ & ఎన్. ఇంటర్మీడియట్ ఇంటెన్సివ్ క్యాంపస్ ఏర్పాటు చేయటమైనది.
మా కళాశాల యందు ఆఫర్ చేస్తున్న డిగ్రీ మరియు డిగ్రీ ఆనర్స్ కోర్సులు
1) B.Sc.,Maths , 2) B.Sc.,Chemistry 3) B.Sc.,Botany 4) B.Sc.,Zoology
5) B.Com., General & B.Com., (Comp. Sci.) 6) B.A.,English 7) B.A.,History.
8) B.Sc.,Computers. 9) B.Sc.,Computers with Specialisation
Artificial Intellegence 10) B.Sc.,Computers with specialisation Data Science
కపిలవాయి విజయకుమార్
కళాశాల పాలవర్గం అధ్యక్షులు
నాగసరపు సుబ్బరాయ గుప్త
కార్యదర్శి & కరస్పాండెంట్
మాజీ మున్సిపల్ చైర్మన్, నరసరావుపేట
వి. రామకృష్ణ కొండలరావు
గౌరవ అధ్యక్షులు
పెనుగొండ వెంకటేశ్వరరావు
గౌరవ అధ్యక్షులు
ఊటుకూరి వెంకట అప్పారావు
జాయింట్ సెక్రటరీ
ఉప్పలవంచు వెంకటేశ్వర పవన్
సభ్యులు
బొలిశెట్టి రామ్మోహన్‌రావు
సభ్యులు
పలూరి కోటేశ్వరరావు
సభ్యులు
కూనిశెట్టి లక్ష్మయ్య
సభ్యులు
వక్కలగడ్డ కోటేశ్వరరావు
సభ్యులు
తటపర్తి వెంకటేశ్వర్లు
సభ్యులు
బత్తుల మురళి
సభ్యులు
తాడేపల్లి వెంకట భావన్నారాయణ
సభ్యులు
కె.వి.ఎస్.ఆర్. శేషుకుమార్
సభ్యులు
ఊటుకూరి రంజిత్
సభ్యులు
ఇంటర్ విద్యతో పాటు JEE Mains, EAPCET, NEET నందు శిక్షణ
ఇంటర్మీడియట్‌లలో ఆఫర్ చేస్తున్న కోర్సులు
M.P.C Bi.P.C C.E.C H.E.C H.C.Special English
M.E.C. & C.E.C విద్యార్థులకు CA., CPT, HEC విద్యార్థులకు కాంపిటేటివ్ పరీక్షలకు శిక్షణ
ప్రతి సెక్షన్ కు 50 మంది
ఉ॥ 8 నుండి సా॥ 6 వరకు క్లాసులు
ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్ సౌకర్యం
ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి. నందు శిక్షణ
విద్యార్థుని, విద్యార్థిలకు వేరు వేరుగా హాస్టల్ వసతి కలదు
డా॥ ఎమ్.ఎస్. సుధీర్
M.Sc.,M.Phil.,Ph.D., P.G.D.C.A.
ప్రిన్సిపల్
డా॥ పి. శ్రీనివాస సాయి
M.Sc.,M.Phil., Ph.D., P.G.D.C.O.S. &O.R
వైస్ ప్రిన్సిపల్




విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు
విద్యార్థినిల బంగారు భవిష్యత్తుకు ఉత్తమ విద్యను అందిస్తున్న ఏకైక సంస్థ
MAM WOMEN'S ENGINEERING COLLEGE
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUK, Kakinada)
Kesanupalli, Narasaraopet - 522 601.
www.mamw.org
Contact : 7799977430, 9704266214, 9966306061
www.mamw.org mamengg2024@gmail.com
EAMCET CODE MAMW
క్యాంపస్‌లో హాస్టల్ వసతి కలదు
మా కళాశాల ప్రత్యేకతలు :
లక్ష చదరపు అడుగుల నూతన భవనంలో తరగతుల నిర్వహణ.
అడ్వాన్స్ కాన్ఫిగరేషన్‌తో నిర్మించిన అధునాతన కంప్యూటర్ ల్యాబ్
హైస్పీడ్ ఇంటర్నెట్ ఫెసిలిటి మరియు వైఫై సౌకర్యం
అనుభవం కలిగిన అధ్యాపకులు మరియు యాజమాన్యం
అధునాతన డిజిటల్ లైబ్రరి
క్యాంపస్‌లోనే CRT (Campus Recruitment Training & Internship Training)
కొత్త టెక్నాలజీలపై అవగాహన కొరకు ఎప్పటికప్పుడు సెమినార్స్ మరియు వర్క్‌షాప్స్ నిర్వహించుట
కొత్తగా నిర్మించిన హాస్టల్ బిల్డింగ్స్‌లో పూర్తి సెక్యూరిటీతో క్యాంపస్‌లోనే హాస్టల్ వసతి.
విద్యార్థినిలకు ఇండోర్ గేమ్స్‌లో ప్రత్యేక కోర్స్
నరసరావుపేట నుండి కేవలం 5 కి.మి మరియు చిలకలూరిపేట నుండి 15 కి.మీ.ల దూరంలో మెయిన్ రోడ్డుకు దగ్గరగా క్యాంపస్
యం. ఆర్. శేషగిరిరావు
M.Sc.Ed; M.A. (Ed),M.Phil
చైర్మన్
B.Tech., M. Tech., (Ph.D.)
డైరెక్టర్
COURSES OFFERED
UG B.Tech
CSE 180
CSE (AI) 60
CSE (AIML) 60
I.T. 30
ECE 30
PG M.Tech
CSE Comp. Sci. & Engi. 24
CSE AI & ML 24
ECE (VLSI & ES) 24
MBA
Human Resource Management
Finance Management
Marketing Management
60




సంక్రాంతి శుభాకాంక్షలు
సత్తెనపల్లి ప్రజలకు, అధికారులకు, మండల ప్రతినిధులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు
మండల ప్రజా పరిషత్ కార్యాలయం సత్తెనపల్లి
ఏ. శ్రీనివాసరెడ్డి
పంచాయితీ రాజ్ విస్తరణ అధికారి
బండి శ్రీనివాసరెడ్డి
మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి
ఏ. శ్రీనివాసరావు
ఏవో, ఎంపీడీవో కార్యాలయం
పంచాయితీ కార్యదర్శులు
సి.హెచ్. శ్రీనివాసరావు
అబ్బూరు, బట్లూరు, గుడిపూడి
కే.రాజేష్
బృగుబండ, కట్టమూరు
ఉమా శంకర్
డి.డి.పాలెం
సయ్యద్ జాన్ పీరా
ధూళిపాళ్ళ
వి.శ్యామ్ చైతన్య
గండ్లూరు,భీమవరం
పి. అంకమ్మరావు
గర్నెపూడి
డి. ప్రదీప్ కుమార్
గోరంట్ల
ఖాదర్ బాషా
కంకణాలపల్లి, పాకాలపాడు, గోగులపాడు
టి.రంగ వర్ధిని
గుళ్లపూడి
అనూష రేవతి
కందులవారి పాలెం
కె.అంజిరెడ్డి
కంటేపూడి
కె.పేరయ్య
కట్టావారిపాలెం
కుంభ వెంకటేశ్వర్లు
నందిగాం, ఎల్ గార్లపాడు, కొమెరపూడి
భరత్ కుమార్
లక్ష్మీపురం
జి. నాగమల్లేశ్వరరావు
పెద్దమక్కెన
ఎస్.కె.ఎ రెహమాన్
ఫణిదం
డి.వీరాంజనేయులు
రెంటపాళ్ల

సంక్రాంతి శుభాకాంక్షలు
పల్నాడు జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బార్ అసోసియేషన్ సభ్యులకు
సంక్రాంతి శుభాకాంక్షలతో...
మీ
K. Seetaramanjaneyulu
Additional Government
Pleader XIII Additional
District Court
Narasaraopet

# శివాలయములో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## భోగిమంటలు, పొంగళ్ళు, చిన్నారులకు భోగిపండ్లతో సంక్రాంతి సందడి.

### ఆరుద్రోత్సవము సేవలో ఎమ్మెల్యే దంపతులు

**పెదకాకాని, మేజర్ న్యూస్ :-**

ఆరుద్రోత్సవము పురస్కరించుకొని పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారులను భక్తులు ఉత్తర ద్వార దర్శనము ద్వారా దర్శించుకున్నట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణము అంతయూ ప్రత్యేక పూల అలం కరణ చేసినారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకముతో అన్నాభిషేకము నిర్వహించి నారు. ఆరుద్రోత్సవము, భోగి సందర్భముగా శ్రీ భ్రమ రాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము ప్రత్యేకముగా పూలతో అలంకరించిన వాహనముపై కొమ్ముదాసులు, చిన్నారులచే కోలాట భజన, మేళతాళ ములు బాండ్ మేళములతో నడుమ బాణాసంచా కాల్చుతూ అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో గ్రామోత్సవము నిర్వహించినట్లు తెలిపారు. గ్రామోత్సవము వెంట భక్తులకుపు లిహోర, చక్రపోంగలి, దద్ధోజనం ప్రసాదములు అందజేసినట్లు తెలిపారు. పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దంపతులు, కుటుంబ సభ్యులు దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్, ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల మంతోఛ్ఛారణల నడము మేళతాళములతో సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము ఎమ్మెల్యే దంపతులు, కుటుంబ సభ్యులు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకము, అమ్మవారి కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరము ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు వేద ఆశ్వీరవచనము చేయగా ఎమ్మెల్యే దంపతులు, కుటుంబ సభ్యులకు తీర్ధప్రసాదములు అందజేసి శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో ఆలయ సత్కరించినారు. సంకాంత్రి సంబరాలలో భాగముగా ఆలయ ప్రాంగణములో ఉదయం గం.5.00లకు భోగిమంటలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఆలయ అర్చకస్వాములు సిబ్బంది, భక్తులు, దాతలతో కలిసి వెలిగించినారు. అనంతరము అర్చకస్వాములు వేదపండితులు నడుమ గోపూజ చేసినారు. సాయంత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరము శ్రీ స్వామి వారి ఆశీస్సులతో చిన్నారులకు భోగి పండ్లు పోసినారు. భక్తులకు ప్రసాద వితరణ చేసినారు.సంక్రాంతి పండుగ రోజు ఆలయ ప్రాంగణములో మధ్యాహ్నం గం.3.00 నుండి



మహిళలకుముగ్గుల పోటీలు సంక్రాంతి పర్వదినము మంగళవారము ఉదయం గం.9.00 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము జరుగును. సంక్రాంతి సాంప్రదాయము ఉట్టిపడు విధముగా హరిదాసులు, జంగం దేవరులు, గంగిరెద్దులు సన్నాయి, మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవము నిర్వహించబడునని తెలిపారు.సాయంత్రం గం.3 ల నుండి ఆలయ ప్రాంగణములో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీల నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి విజేతలకు బహుమతులు అందించబడునని తెలియజేసినారు. కార్యక్రమ ములు నందు భక్తులు, పెదకాకాని మండల, గ్రామ మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో దేవస్థానమునకు విచ్చేసి దేవస్థానము వారు నిర్వహించు సంక్రాంతి వేడుకలలో పాల్గొని ప్రాచీన సంప్రదాయములు, ఆచారములు భావి తరములకు తెలియజేయుటకు సదరు ఆవకాశమును వినియోగించు కొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ేజర్ న్యూస్:- జనసేన పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య వినుకొండ లోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయానికి రావడం జరిగింది. వారికి ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి నిశంకర్రావు శ్రీనివాసరావు స్వాగతం పలికారు. వినుకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రోశయ్య సూచనలు చేయడం జరిగింది.కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

▸▸ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా



**గుంటూరు, మేనేజర్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోగ భాగ్యాలతో.... సంక్రాంతి పర్వదినం సందర్భంగా సిరి సంపదలతో. సంక్రాంతి పండుగను కనువిందుగా జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సంక్రాంతి మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రతీ ఇల్లు ఆనంద నిలయమై సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండి ఉండాలని,అచ్చ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు, మన సొంత గ్రామాల మీద మమకారానికి, రైతన్న వ్యవసాయానికి మనమంతా ఇచ్చే గౌరవానికి, తెలుగు వారి కంటూ ఉన్న ప్రత్యేకమైన కళలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని తెలిపారు. భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, పచ్చని పైర్లు కళకళలాడుతూ గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకువస్తాయని పేర్కొన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో మన రాష్ట్రం అభివృద్ధి చెందుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయం గా ముందుకు వెళు ్తంది అని ముఖ్యం గా వచ్చే సంక్రాంతికి మన రాజధాని అమరావతి నిర్మాణం ముఖ్యమంత్రి పూర్తి చేస్తారని ఆ భగవంతుని ప్రార్ధిస్తున్నా అన్నారు. రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు శాసన సభ్యులు శాసనమండలి సభ్యులు,జెడ్పీటీసీ సభ్యులు, మండలపరిషత్ అధ్యక్షులు సభ్యులు సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, గుంటూరు జిల్లా అధికారులు, అనధికారులు, కార్యకర్తలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, సోషల్ మీడియా మిత్రులు, శ్రేయోభిలాషులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు

# పోలీసులకు బకాయిల చెల్లింపు హర్షణీయం

- ఏపీ పోలీస్ అధికారుల సంఘం ముఖ్య సలహాదారు అద్దేపల్లి గణపతి

**మంగళగిరి,మేజర్ న్యూస్:**



పోలీసులకు బకాయిల చెల్లింపు హర్షణీయమనిఏపీ పోలీస్ అధికారుల సంఘం ముఖ్య సలహాదారు అద్దేపల్లి గణపతి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.పోలీసు ఉద్యోగులకి రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగకు తీపి కబురు వినిపించిందన్నారు. ఏడాదిగా పెండింగ్ లో ఉన్న జనవరి-2024 కు సంబంధించిన ఏఎస్ఎల్ఎస్ బకాయిలు, జూన్ 2024 వరకు సప్లమెంటరీ ఎస్ ఎల్ ఎస్ బిల్స్, జీపీఎఫ్, సీపీఎస్ ఉద్యోగుల బకాయిలను వెంటనే మంజూరు చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బకాయిలు పోలీసుల ఖాతాల్లో జమ కావడంతో పోలీసు కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఏపీ పోలీసు అధికారుల సంఘం, పోలీసు కుటుంబాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అద్దేపల్లి గణపతి తెలిపారు.

# రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్, ఫిర్యాదుదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- ఏపీస్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్, ఫిర్యాదుదారులపై చట్టపం ్మైన చర్యలు తీసుకోవాలని ఏపీస్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నగరంలోని ఐబీఎన్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా దాఖలైన రివ్యూ పిటిషన్లు అన్నింటినీ సుప్రీంకోర్టు కొట్టివేస్తే రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ మాత్రం వర్గీకరణకు వ్యతిరేకంగా ఫిర్యాదులు స్వీకరించడం ఏమిటని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఫిర్యాదుదారులపై కోర్టుదిక్కారం కేసు నమోదు చేయాలని సుప్రీంకోర్టులో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ ను నియమించిందని, సదరు కమిషన్ అన్ని జిల్లాలలో పర్యటన తుది దశలో ఉన్నదని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో సదరు కమిషన్ సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి



విధులు నిర్వహించాల్సిన అవశ్యకత ఉందన్నారు.కానీ అందుకు విరుద్ధంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వర్గీకరణకు వ్యతిరేకంగా పిటిషన్లను కొట్టివేస్తే రాజీవ్ రంజాన్ మిశ్రా కమిషన్ మాత్రం సదరు కోర్టు తీర్పుకు విరుద్ధంగా ఫిర్యాదులు స్వీకరించడం ఫిర్యాదు దారులనుంచి ఫిర్యాదులు స్వీకరించడం కోర్టు దిక్కారమే అవుతుందన్నారు. సుప్రీంకోర్టుకు విరుద్ధంగా ఇప్పటివరకు కమిషన్ స్వీకరించిన ఫిర్యాదులన్నిటిని తిరస్కరించాలని నాగరాజు మాదిగ కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఈపూరి ఆదాం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవం

▸▸ ఆత్మకూరు బాపూజీ విద్యాలయంలో ముగిసిన ధనుర్మాస మహోత్సవాలు





**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు బాపూజీ విద్యాలయంలో డిసెంబరు 16వ తేదీ నుంచి జరుగుతున్న ధనుర్మాస మహోత్సవాలు సోమవారంతో ముగి సాయి. ముగింపు ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా చిన జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవ ేక్షణలో గోదా అమ్మవారికి అష్టోత్తర పూజలు, అనంతరం గోదా రంగనాథ కళ్యాణ మహోత్స వం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి పరవశించి పోయారు. ఈ సందర్భంగా చిన జీయర్ స్వామి భక్తులను ద్దేశించి అనుగ్రహ భాషణ చేశారు. ధనుర్మాస మహోత్సవ నిర్వాహకులు యర్రాకుల తులసీరామ్, నాగార్జున దంపతులకు చిన్న జీయర్ స్వామి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు.

# పూర్వ విద్యార్థుల కలయిక

**నూజెండ్ల మేజర్ న్యూస్:**

మండలంలోని సీతారామపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కమిటీ హై స్కూల్ 1997-98 పదో తరగతి పూర్వ విద్యార్థులు లక్ష రూపాయలు విలువైన ఫర్నిచర్ ను పాఠశాలకు అందించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకొని బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు



మాట్లాడుతూ మేము చదువుకున్న పాఠశాలను అభివృద్ధి పరిచేందుకు మా వంతు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు





**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల వన్ సే వా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ ఏడాది నిర్వహించిన సంక్రాంతి సంబరాలు. సోమవారం ఘనంగా జరిగాయి. సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి పండుగ జరుపుకున్నారు .భోగి పండుగను పురస్కరించుకుని వేకు వ జామునే రైలుపేట లోని బోస్ బొమ్మ సెంటర్ వద్ద భోగిమంటలు కోలాటాలు హరిదాసు కీర్తనలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు .తదనంతరం రెండు కిలోమీటర్ల మేర కాలినడకన డిగ్రీ కళాశాల కుచేరుకుని మహిళలకు వంటలు ,ముగ్గులు పోటీలు పొంగళ్ళు నిర్వహించారు. ఈనెల 4 నుంచి కళాశాల ప్రాంగణంలో క్రికెట్ పోటీలు నిర్వహించగా 12న మండల స్థాయిలో కాబట్టి వాలీబాల్ చిత్రలేఖన.0 వ్యాసరచన తదితర పోటీల ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుగ్గిరాల తాసిల్దార్ సునీత హాజరు కాగా గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. తదుపరి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో గ్రామంలో సంక్రాంతి పండుగ వాతావరణం వెళ్ళు విరిసింది .ఈ కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ ,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, ప్రవాస భారతీయులు జంపాల సుబ్బారావు, సిహెచ్ శ్రీనివాస్, పి రాఘవరావు, మా జీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,గద్దే వాసు, వల్లూరు నరసింహారావు, టి. రామస్వామి ,కొత్త గిరిధర్ ,జగదీష్ ,కొండప. నే ని. రవీంద్ర ,విద్యార్థులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివ ముక్కోటి



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శివ ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్వామివారి ఉత్తర ద్వార దర్శన మహోత్సవం వైభవంగా జరిగింది. స్వామివారు తెల్లవారుజాము నుండే ఉత్తర ద్వారంలో బృంగి వాహనంపై శ్రీ గంగా భ్రమరాంబ సమేతుడైన మల్లేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు టి మహేష్ కుమార్ శర్మ పూజలు నిర్వహించారు. ఉత్సవానికి స్వర్గీయ బచ్చు వెంకట ఉల్లక్కి ,మాణిక్యమ్మ జ్ఞాపకార్థం మాజేటి లక్ష్మీనరసింహమూర్తి, శ్రీమతి లలిత దంపతులు కైంకర్యపరులుగా వ్యవహరించారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బోగి కోటేశ్వరరావు, డాక్టర్ వంశీకృష్ణ మాజేటి, దీప దంపతులు, మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కొల్లి వెంకట బాబురావు, అద్దంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జేవీ నారాయణ పర్యవేక్షించారు.

# తోట చంద్రయ్య గొప్ప కార్యకర్త. - ఎమ్మెల్యే జూలకంటి

- తోట చంద్రయ్య మరణం పార్టీకి తీరనిలోటు.
- నిందితులకు శిక్ష తప్పదు..!
- నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని తోట చంద్రయ్య సేవలు మరువలేనివి.
- తోట చంద్రయ్య మూడవ వర్ధంతి సంతాప సభలో ఎమ్మెల్యే జులకంటి కీలక వ్యాఖ్యలు.



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తోట చంద్రయ్య వీర మరణానికి సోమవారంతో మూడు వసంతాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామం నందు సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోట చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తోట చంద్రయ్యను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తోట చంద్రయ్య లాంటి గొప్ప కార్యకర్త గతంలో లేరు.. భవిష్యత్తులో రారు.. అని ఆయన మనసులో మాటను వెల్లడించారు. అదేవిధంగా తోట చంద్రయ్య మరణానికి కారకులైన నిందితులకు చట్టరీత్యా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. తోట చంద్రయ్య మాదిరిగానే ఆయన కుమారులు తోట వీరాంజనేయులు కూడా తెలుగుదేశం పార్టీకి, గుండ్లపాడు గ్రామానికి గొప్ప సేవలందిస్తున్నారని, అదేవిధంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోట చంద్రయ్య కుటుంబానికి అండగా నిలిచి వారి బాగోగులు చూసుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. సంతాప సభ అనంతరం తోట వీరాంజనేయులు గ్రామస్తులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టిడిపి యువ నాయకుడు జూలకంటి గౌతంరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, తోట వీరాంజనేయులు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గుండ్లపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా భోగి పండుగ

## చిరస్థాయిగా నిలిచిపోయే సంక్రాంతి సంబరాలు : ఎమ్మెల్యే గళ్ళ మాధవి





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం భోగి పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే మాధవి భోగి మంటలను వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ... ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే సిరులు తెచ్చే పండుగ అని, గుంటూరు పశ్చిమ నియోజకర్గంలో ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలను జరుపుకోవటం చాలా ఆనందంగా ఉంది. నగరానికి పల్లె శోభ సంతరించుకునేలా, సంప్రదాయ దుస్తులు ధరించి, చిన్న పిల్లలకు భోగిపళ్లు వేసి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించుకోవటం జరిగిందన్నారు. హరిదాసుల కీర్తనలు, గంగి రెద్దుల విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయని ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. పిండివంటలు స్టాల్స్ కూడా ఏర్పాటు చేశారని, ఆటపా టలతో ఈ సంక్రాంతి సంబరాలు సాగబోతున్నాయని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో చిరస్థాయిగా ఈ సంబరాలు నిలిచి పోయేలా ఏర్పాట్లు చేశామని ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పామ్ స్ప్రింగ్స్ నందు జరిగిన భోగి పండుగ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి.

# ఘనంగా శ్రీ గోదాదేవి కల్యాణం

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**



పెదవడ్లపూడి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసం ముగింపు సందర్భంగా సోమవారం శ్రీ గోదాదేవి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. అన్నే శివశంకర ప్రసాద్, లతా రాణి దంపతులు కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్ల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్, టీడీపీ గ్రామ అధ్యక్షులు యేళ్ల శివరామయ్య, మాజీ సర్పంచ్ లు అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా నాయకులు మాదల రమేష్ హాజరై అమ్మవారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని నాయకులు. ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయ పాలకవర్గం ఏర్పడిన వారం రోజుల్లోనే శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించడంతోపాటు ఐదు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కుర్రా శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాదర్తి వంశీకృష్ణ, లింగినేని సుబ్బారావు, యేళ్ల స్పందన, నున్నం గోపాలకృష్ణ, అన్నవరపు శ్రీనివాసరావు, కొండపల్లి కిషోర్, అన్నే శివ పార్వతి, పూజారి విజయ సారథి, టీడీపీ నాయకులు మోద్దుకూరి రమేష్, వేలగపూడి బ్రహ్మం, గుడ్డిపాటి అపర్ణ, బోయపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# రేషనలైజేషన్ పేరుతో తమ ఉద్యోగ భద్రతకు ముప్పుతెస్తే రోడ్డెక్కేందుకు సిద్ధం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పురుడు పోసుకున్న రెండు వ్యవస్థల్లో ఒకటి వాలంటీర్ల వ్యవస్థ, మరొకటి సచివాలయాల వ్యవస్థ. వాలంటీర్ల వ్యవస్థలో భాగమైన దాదాపు 3 లక్షల మందిని నిర్దాక్షిణ్యంగా పక్కనబెట్టేసిన కూటమి సర్కార్ ఇప్పుడు సచివాలయాల విషయంలోనూ రేషనలైజేషన్ కు సిద్ధమవుతోంది. దీనిపై ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. రేషనలైజేషన్ పేరుతో తమ ఉద్యోగ భద్రతకు ముప్పుతెస్తే రోడ్డెక్కేందుకు వారు సిద్ధమవుతున్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో మార్పులు చేయాలని తాజాగా సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఇందులో భాగంగా సచివాలయ ఉద్యోగుల్ని రెండు రకాలుగా విభజించడం, 2500 ఇళ్లకో సచివాలయం ఉండేలా చూడటం వంటివి ఉన్నాయి. అయితే దీనిపై కేబినెట్ లో ఎలాంటి నిర్ణయం జరగలేదు. అలాగే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లోనూ చర్చించలేదు. కానీ ప్రభుత్వం మాత్రం ప్రక్షాళన చేసేందుకు సిద్ధమైపోయింది. దీనిపై సచివాలయ ఉద్యోగులు మండిపడుతున్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో చర్చించి మార్పులు తీసుకురావాలని ఉద్యోగులు కోరుతున్నారు. వ్యవస్థలో మార్పుల వలన ఉద్యోగులకు వ్యవస్థకు మేలు చేకూర్చే నిర్ణయాలు జరగాలంటే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో చర్చించడమే సరైన విధానం అని వారు చెప్తున్నారు. అలాగే ఉన్నత చదువులు చదివిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలలో అర్హత మేరకు అవకాశాలు పదోన్నతులు కల్పించాల్సిన అవసరం ఉందని వారు చెబుతున్నారు. ఇవేవీ చేయకుండా రేషనలైజేషన్ ప్రక్రియ చేపడతామని ప్రకటించడంపై ఉద్యోగులు ఫైర్ అవుతున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు నష్టం జరిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యే సందర్భంలో న్యాయం కోసం ఉద్యోగుల హక్కులు కాపాడడమే ప్రధాన అజెండాగా అలుపెరుగని ప్రయత్నం కొనసాగించడానికి లక్షా 30 వేల మంది సిద్ధంగా ఉన్నారని వారు చెప్తున్నారు. ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగుల నియమ, నిబంధనలకు అనుగుణంగా చట్టానికి లోబడి ఐక్యకార్యాచరణ రూపొందిస్తామని వారు ప్రకటించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎటువంటి నష్టం జరగకుండా సందేహాలను నివృత్తి చేస్తూ,ఉద్యోగులకు మరియు వ్యవస్థకు మేలు చేకూర్చేలా ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోరుతోంది.

## ఆప్త ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆప్త ఆధ్వర్యంలో స్కాలర్ షిప్ లు పంపిణీ అమెరికన్ ప్రోగ్రెస్ తెలుగు అసోసియేషన్ ఆప్త ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాలోని వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక ప్రగతి కల్పించుటకు అమెరికన్ ప్రోగ్రెస్ తెలుగు అసోసియేషన్ ఆప్త ఆధ్వర్యంలో ప్రతిభ ఆప్త స్కాలర్షిప్స్ ఆదివారం కాపు కళ్యాణ మండపంలో సుమారు430 విద్యార్థులకు రూ.80 లక్షల రూపాయలు చెక్కులను అందజేశారు. ముఖ్య అతిథులుగా తులసి రామచంద్ర ప్రభు, జేడి లక్ష్మీనారాయణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభా అధ్యక్షులుగా జె. జె. వి. సుబ్రహ్మణ్యం, డాక్టర్ తాండ్ర సుబ్బారావు సభ నిర్వహణ చేశారు. తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ అధిక జనాభాలో ముందుకు వచ్చిన మన దేశం, శాస్త్ర సాంకేతిక రంగాలలో కూడా రాణించింది. చైనా వంటి దేశాల కంటే ముందుకు సాగాలని, అది విద్యార్థుల వల్లనే సాధ్యమవుతుందని, డబ్బులు లేక ఎవరు తమ విద్యను జ్ఞానాన్ని వృధా చేయకూడదని అన్నారు. జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానంద జన్మదినాన్ని యువజన దినోత్సవం కావున ఈరోజు యువకులైన మీరు అబ్దుల్ కలాం ఆశయాలతో ఎదగాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు విద్యార్థులను క్రమశిక్షణతో పెంచాలని, టెక్నాలజీ వల్ల జరుగుతున్న అనర్థాలను గుర్తించి జాగ్రత్త పడాలని విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం ఆప్త ఆధ్వర్యంలో స్కాలర్షిప్పులు అందజేశారు. కార్యక్రమంలో అన్నం సతీష్ ప్రభాకర్, గంట అంజిబాబు, అంబటి మురళి, ఉ గ్గిరాల సీతారామయ్య, అరవ రామకృష్ణ, డాక్టర్ ఉదయ్ భాస్కర్, వల్లభనేని శ్రీనివాస్, ఆప్త టీం సభ్యులు : పొందర్ శ్రీనివాస్, ముద్రగడ త్రినాథ్, శ్రీనాథ్, నాప కొనసాని, రాజేష్, ఆదిగోపాలం, రమణ, శ్రీకాంత్, కాపు సంఘ అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, శేషాద్రి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.